కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు చతుర్థంలో ఉండుటచే బుద్ధి స్థిరంగా ఉండదు. పనుల్లో ఆటంకాలు వస్తాయి. భయం, వాతరోగ సమస్యలు వస్తాయి. అకాలభోజనం, త్రిప్పట తప్పవు. సంతానంతో గొడవలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 తక్కువ శ్రమతోనే అనుకున్నది సాధిస్తారు. చేపట్టిన పనులలో ఆశించిన దానికంటే ఎక్కువ ఫలితాలను పొందుతారు. వ్యాపారంలో చక్కటి శుభఫలితాలున్నాయి. బంధుమిత్రులతో కలుపుకొని పోవడం వలన సమస్యలను అధిగమించగలుగుతారు. బుద్ధిబలంతో ఉన్నతపదవీ యోగాలున్నాయి. సంకల్పం సిద్ధిస్తుంది. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. స్థాన చలన సూచనలు ఉన్నాయి. అనవసరంగా ఆందోళనపడటం తగ్గించుకుంటే మంచిది. ఆత్మవిశ్వాసం పెరగటానికి దుర్గ సందర్శనం చేయండి.

ఏప్రిల్ 2020 శుభయోగాలున్నాయి. అభ్యున్నతి వైపు అడుగులు వేస్తారు. గతంలో కాని పనులు ఇప్పుడు పూర్తవుతాయి. తలపెట్టిన పనులు చకచకా పూర్తవుతాయి. కుటుంబ సభ్యుల సహకారం ఉంది. బుద్ధిబలం విశేషంగా పనిచేస్తుంది. పెద్దల సహకారంతో గొప్ప స్థాయికి ఎదుగుతారు. విందు వినోదాల్లో ఆనందంగా పాల్గంటారు. ఆరోగ్యం సహకరిస్తుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సందర్శనం శుభప్రదం .

మే 2020 లాభదాయకంగా కాలం ముందుకు సాగుతుంది. సంతృప్తికరమైన జీవితం ఉంటుంది. ఉత్తమఫలితాలున్నాయి. ఆలోచనల్లో స్పష్టత అవసరం. గతకొంతకాలంగా ఇబ్బంది పెడుతున్న ఒక సమస్యకు పరిష్కారమార్గం దొరుకుతుంది. ఆస్తిని వృద్ధి చేస్తారు. ఆత్మీయులతో కలిసి మరువలేని ఆనందకర క్షణాలను గడుపుతారు. నూతన వస్త్ర ప్రాప్తి కలదు. సౌభాగ్య సిద్ధి ఉంది. అభివఅద్ధికి సంబంధించిన అంశాల్లో చంచల స్వభావాన్ని రానీయకండి. మీ పై అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. విరోధులు పెరగకుండా చూసుకోవాలి. కుటుంబ సభ్యుల మాటకు ఎదురెళ్లకండి. ఆదిత్యహఅదయం శుభప్రదం.

జూన్ 2020 వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగములలో మీకు ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. మీ అభివృద్ధికి సంబంధించిన ఒక శుభవార్త వింటారు. మీ ఉత్సాహాన్ని రెట్టింపుచేసే సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమములలో పాల్గంటారు. నూతన కార్యక్రమములను చేపడతారు. మీ కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. అనూహ్య ధనలాభమును పొందుతారు. కొన్ని సంఘటనలు మనసుకు బాధ కలిగిస్తాయి. శారీరక శ్రమ పెరుగుతుంది. లక్ష్మీదేవిని ఆరాధిస్తే ఇంకా బాగుంటుంది.

జులై 2020 ఓర్పుతో పనిచేయండి. పెద్దల సహకారంతో అనుకున్నది సాధిస్తారు. తలపెట్టిన పనులు నిదానంగా పూర్తవుతాయి. విందు వినోద కార్యక్రమములలో పాల్గంటారు. ఒక ముఖ్యమైన పనిని ఎట్టకేలకు పూర్తిచేయగలుగుతారు. ఒక వార్త బాధ కలిగిస్తుంది. ప్రయాణాలు కొన్నాళ్లు వాయిదా వేసుకోవడమే మంచిది. కొన్ని సంఘటనలు నిరుత్సాహ పరుస్తాయి. కుటుంబ సభ్యులలో ఒకరి అనారోగ్యం బాధ కలిగిస్తుంది. నిరాశ చెందకండి. మీ స్వధర్మం మిమ్మల్ని రక్షిస్తుంది. గణపతి ధ్యానం శుభప్రదం.

ఆగష్టు 2020 మధ్యమఫలితాలున్నాయి. సకాలంలో పనులను పూర్తిచేసే దిశగా ముందుకు సాగండి. సంపూర్ణ విశ్వాసంతో చేసే పనులు వెంటనే ఫలిస్తాయి. వ్యాపారంలో పూర్తి అవగాహనతో చేసే పనులు లాభాన్నిస్తాయి. పట్టుదల వదలకండి. ఊహించని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోబలం తగ్గకుండా చూసుకోవాలి. ఉత్సాహంగా ముందుకు సాగాలి. ఆర్థిక సమస్యలు లేకుండా

చూసుకోవాలి. మాటపట్టింపులకి పోరాదు. ఈశ్వర ధ్యానం శుభప్రదం.

సెప్టెంబర్ 2020 ముఖ్య విషయాల్లో చంచల స్వభావాన్ని రానీయకండి. ఆత్మవిశ్వాసంతో చేసే పనులు మంచి విజయాన్నిస్తాయి. మొహమాటంవల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. పయత్నానికి తగ్గ ప్రతిఫలాలున్నాయి. అపార్థాలకు అవకాశం ఇవ్వకండి. మాసంమధ్యలో ఒక వార్త ఆనందాన్నిస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. లక్ష్మి గణపతి సందర్శనం ఉత్తమ ఫలితాన్ని ఇస్తుంది.

అక్టోబర్ 2020 విలువైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. స్పష్టత లోపించకుండా చూసుకోవాలి . తోటివారిని కలుపుకు పోవడం ఉత్తమం. ఒక శుభవార్త వింటారు. ఖర్చులు పెరుగుతాయి. ఇన్నాళ్లుగా మీకు అనుకూలంగా ఉన్నవాళ్లు వ్యతిరేకంగా మారే అవకాశముంది. పట్టుదల తగ్గకుండా చూసుకోవాలి. ఆచితూచి మాటాడాల్సి ఉంటుంది. ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి. శ్రీరామ సందర్శనం శక్తినిస్తుంది.

నవంబర్ 2020 కార్యానుకూలత ఉంది. మీలోని విశ్వాసం మిమ్మల్ని విజేతలుగా నిలుపుతుంది. ఉద్యోగంలో మంచి ఫలితాలున్నాయి. ఒక శుభవార్త వింటారు. అనారోగ్య సమస్యలు కాస్త ఇబ్బందిపెడతాయి. అధికారులతోను పెద్దలతోను కాస్త జాగ్రత్తగా ఉండాలి. బుద్ధిబలం విశేషంగా పనిచేస్తుంది. గతంలో ఇబ్బంది పెట్టిన అంశాలనుండి విముక్తి పొందుతారు. ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. గోసేవ చేయడం మంచిది.

డిసెంబర్ 2020 మనోధైర్యంతో ముందుకు సాగి విజయం సాధిస్తారు. ఎన్ని ఆటంకాలున్నా ఆత్మవిశ్వాసంతో విజయం సాధిస్తారు.ఏకాగ్రత సడలకుండా చూసుకోవాలి. ఒక వార్త మీ ఇంట ఆనందాన్ని నింపుతుంది. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. బంధుమిత్రుల సహకారం ఉంటుంది. ఆధ్యాత్మిక చింతన మిమ్మల్ని గొప్పవారిని చేస్తుంది. శత్రువులు మిత్రులవుతారు. ఆర్థికాంశాలు లాభిస్తాయి. ఇష్టదైవాన్ని స్మరిస్తే మంచిది.

జనవరి 2021 సకారాత్మక ఆలోచనలతో ముందుకు సాగి సమాజంలో మంచి గుర్తింపును సాధిస్తారు. చేపట్టేపనుల్లో శ్రమ పెరగకుండా ముందుజాగ్రత్త

చర్యలు తీసుకోవాలి. ఉన్నత పదవీ యోగం ఉంది. సమాజంలో మీ విలువ పెరుగుతుంది. అవసరానికి ధనం ఉంటుంది. అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాల్లో మొహమాటాన్ని దరిచేరనీయకండి. సజ్జన సాంగత్యం తో కొత్త విషయాలు తెలుసుకుంటారు. సమిష్టి నిర్ణయాలు విజయాన్నిస్తాయి. ఆరోగ్యం అనుకూలిస్తుంది. ఇష్టదైవ సందర్శనం మంచినిస్తుంది.

ఫిబ్రవరి 2021 మిమి రంగాల్లో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అనుకున్నది సాధిస్తారు. బుద్ధిబలంతో తోటివారిని ఆకట్టుకుంటారు. తోటివారిని కలుపుకుపోవడం ఉత్తమం. ఆర్థికంగా శుభకాలం. అస్థిర బుద్ధితో నిర్ణయాలు తీసుకోరాదు. మంచి భవిష్యత్తు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అపరాధాలకు అవకాశం ఇవ్వకండి. ఇబ్బంది పెట్టేవారున్నారు , నిదానంగా వ్యవహరిస్తే సరిపోతుంది. మాసాంతంలో శుభ ఫలితాలు ఉన్నాయి. పెద్దల ఆశీర్వచనాలు రక్షిస్తాయి. శ్రీవేంకటేశ్వర స్వామి ధ్యానం శుభప్రాదం.

మార్చి 2021 భవిష్యత్ ప్రణాళికలు వేస్తారు. శ్రమ ఫలిస్తుంది. ఎన్ని ఒడుదొడుకలు ఉన్నా, గొప్ప ఆలోచనావిధానంతో ముందుకు సాగి అనుకున్నది సాధిస్తారు. కీలకవ్యవహారములలో కుటుంబ సభ్యుల సలహాలు మంచినిస్తాయి. అస్థిర బుద్ధితో ఏ పనీ చేయకండి. ఒక శుభవార్త మీ ఆత్మవిశ్వాసమును పెంచుతుంది.చేపట్టిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేస్తారు. శత్రువులపై విజయం సాధించగలగుతారు. అవసరమునకు డబ్బు చేతికి అందుతుంది. కొన్నిసంఘటనలు బాధ కలిగిస్తాయి. దుర్గ దేవిని స్మరించాలి.

ఏప్రిల్ 2021 శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుంది. ముఖ్య విషయాల్లో సొంత నిర్ణయాలు పనికిరావు. ఒక వ్యవహారములో శత్రువులపై విజయం సాధిస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. అవసరమునకు ఆదుకునేవారుంటారు. అపరిచితులకు అతిచనువు ఇవ్వకండి. ఆర్థిక పునాదులు పటిష్ఠంగా ఉన్నాయి. స్థానచలన సూచనలు ఉన్నాయి. ఎటువంటి పరిస్థితుల్లోనూ మనో బలం తగ్గకుండా చూసుకోవాలి. ప్రశాంతతకు దుర్గాధ్యానం చేయాలి.

తులారాశి

ఆదాయం	14	వ్యయం	11
రాజపూజ్యం	07	అవమానం	07

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు, కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

శుభకాలం

కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు తృతీయంలో ఉండటంవల్ల ఆరోగ్యం కుదుటపడుతుంది. ధనలాభం కలుగుతుంది. కీర్తి పెరుగుతుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోదరులతో అనుకూలంగా ఉండాలి.

దోషకాలం

గురువు: 30.03.2020 నుండి 30.06.2020 వరకు, మరియు 20.11.2020 నుండి 06.04.2021 వరకు గురువు చతుర్థంలో ఉండుటచే విదేశీ ప్రయాణాలు మాత్రం ఫలిస్తాయి. కొత్త పనులు ఆరంభించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిచో ఖర్చులు పెరుగుతాయి. అలసట ఎక్కువ. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

గురువు: 30.06.2020 నుండి 20.11.2020 వరకు గురువు తృతీయంలో ఉన్నందున మాట విలువను కాపాడుకోవాలి. బంధువులతో జాగ్రత్త. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో శ్రమిస్తే కానీ సానుకూల పరిస్థితులు కనపడవు. అనుకున్నవి అనుకున్నట్లుగా జరగలేదని కుంగిపోండి. ఆర్థిక సమస్యలతో జాగ్రత్త. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు రాహువు

నవమంలో ఉన్నందున చేపట్టే పనులు నిదానంగా పూర్తవుతాయి. ప్రయాణాలు చేస్తారు. రాహు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు రాహువు అష్టమంలో ఉన్నందున అనారోగ్యం, మనోవిచారం కలుగుతాయి. అధికారులు అనుకూలంగా ఉండరు. ప్రయాణాలు చేస్తారు. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు కేతువు ద్వితీయంలో ఉండుటచే వాక్పౌరుషం వల్ల అనేక కష్టాలు చుట్టుముడతాయి. అపకీర్తి పాలౌతారు. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 శుభాశుభమిశ్రమంగా ఉంటుంది. కలిషికి తగిన ఫలితాలు సొంతమవుతాయి. ఆటంకాలు పెరగకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. ఎవ్వరితోను అతిచనువు పనికిరాదు. ఆర్థికపరంగా మిశ్రమఫలితాలున్నాయి. గిట్టనివారికి దూరంగా ఉండాలి. కీలక వ్యవహారమ్ములలో పెద్దల సహకారాన్ని పొందుతారు. అనవసర ధనవ్యయం సూచితం. శారీరక శ్రమ కాస్త పెరుగుతుంది. చేయని పొరపాటుకు నిందపడాల్సి వస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త. ఇష్టదైవాన్ని పూజిస్తే మంచిది.

ఏప్రిల్ 2020 సమయం, ప్రణాళిక అత్యంత ప్రధానం. తోటివారిని కలుపుకుపోవడం ద్వారా పనుల్లో వేగం పెరుగుతుంది. శక్తికి మించిన భారాన్ని చేయకండి. ఆత్మీయుల సహకారం సంపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం నెలకొంటుంది. అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. ముఖ్యవిషయాల్లో నిర్లక్ష్యాన్ని రానీయకండి. ఇష్టదైవారాధన మరింత శుభాన్నిస్తుంది.

మే 2020 పక్కా ప్రణాళిక ద్వారా పనులు ముందుకు సాగుతాయి. నిదానంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోండి. కీలక విషయాల్లో సందేహ నివృత్తి అయిన తరువాతే ముందుకు సాగండి. ఒక ముఖ్యమైన విషయమై అధికారులను కలుస్తారు. పెద్దల ఆశీర్వచనాలు లభిస్తాయి. ఒక విషయంలో లాభదాయకమైన ఫలితాలు సొంతమవుతాయి. శత్రువులతో ఆచితూచి వ్యవహరించాలి.ముఖ్య

విషయాల్లో నిక్కచ్చిగా ఉండటమే మంచిది. శనిధ్యానం శుభప్రదం.

జూన్ 2020 మిశ్రమ ఫలితాలున్నాయి. స్పష్టమైన దర్శనంతో పనులను మొదలు పెట్టండి. ఎప్పటి పనులను అప్పుడే చేయడం ద్వారా మేలైన ఫలితాలను పొందుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గంటారు. ఖర్చులు అదుపుతప్పే సూచనలు ఉన్నాయి. కొన్ని పరిస్థితులు మీ ఉత్సాహాన్ని తగ్గిస్తాయి. కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు అస్థిరబుద్ధితో వ్యవహరిస్తారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. బంధువులతో వ్యవహారములలో అతిచొరవ తీసుకోవద్దు. నవగ్రహ శ్లోకాలు చదవడం శుభప్రదం.

జులై 2020 ప్రయత్న కార్యసిద్ధి ఉంది. కీలక పనులను పూర్తిచేయడానికి ఇది సరైన సమయం, ఫలితం దగ్గర్లోనే ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టు వదలకూడదు. బంధుమితులల సహకారం ఉంటుంది. ఉద్యోగంలో శుభఫలితాలున్నాయి. ఒక శుభవార్త ఆనందాన్నిస్తుంది. నూతనకార్యాలను చేపడతారు. వ్యాపారంలో అనుకూల ఫలితాలున్నాయి. అభివఅద్ధికి సంబంధించిన అంశాల్లో ఏదైనా సందేహం వచ్చినప్పుడు అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవడం ఉత్తమం. ప్రయాణ సౌఖ్యం ఉంది. శివారాధన శుభప్రదం.

ఆగష్టు 2020 ధర్మకార్యాచరణ చేస్తారు. ఉద్యోగంలో అనుకూల ఫలితాలు ఉన్నాయి. మొదలుపెట్టిన పనులలో సత్ఫలితాలను సాధిస్తారు. గతంలో ఆగిన పనులను ముందుకు తీసుకుపోవడానికి తరుణమిది. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. అవసరానికి మించిన ఖర్చులు జరగకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. నిరుత్సాహం కలిగించే సంఘటనలకు దూరంగా ఉండాలి. హనుమత్ ఆరాధన శక్తినిస్తుంది.

సెప్టెంబర్ 2020 మీలోని ప్రత్యేకతను గట్టిఆయుధంగా మలుచుకుని ముందుకు సాగండి. శ్రమకు దైవబలం తోడవుతుంది. గతంలో

అమలుచేయని నిర్ణయాలకు కొత్త ఉత్సాహాన్నివ్వండి. ప్రయత్నపూర్వక విజయాలున్నాయి. బంధువుల సహకారం ఉంటుంది. స్థిరాస్తి కొనుగోలుకు సంబంధించిన పనులు ముందుకు సాగుతాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గంటారు. వస్త్ర ధన ధాన్య లాభాలున్నాయి. కొన్ని కీలకమైన పనులలో పురోగతి ఫర్వాలేదనిపిస్తుంది. జ్ఞానవృద్ధి కలదు. విష్ణుఆరాధన వల్ల మంచి ఫలితములు కలుగుతాయి.

అక్టోబర్ 2020 ఆగామికాలం గొప్ప శుభఫలితాల సమాహారమవుతుంది. మిమి రంగాల్లో విజయావకాశాలు మెరుగవుతాయి. భవిష్యత్ ప్రణాళికలు ఫలిస్తాయి. లక్ష్య సాధనలో చిన్న చిన్న ఆటంకాలు ఎదురైనా పెద్దగా ఇబ్బంది చేయవు. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. మీ బుద్ధిబలంతో కీలక వ్యవహారములలో సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి ప్రశంసలను అందుకుంటారు. మాసంమొత్తం ప్రశాంతంగా గడుస్తుంది. ఇష్టదైవనామాన్ని జపిస్తే మంచిది.

నవంబర్ 2020 లక్ష్యాలను చేరుకునే వరకు ఆత్మవిశ్వాసం తగ్గకుండా చూసుకోండి, విజయం తథ్యం. విశ్వాసంతో పనిచేస్తే అనుకున్నది సాధిస్తారు. విందు వినోద కార్యక్రమములలో పాల్గంటారు. మీ ప్రతిభకు ప్రశంసలు లభిస్తాయి. వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగములలో అభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. బంధుమిత్రుల వల్ల ధనవ్యయం కలుగుతుంది. విష్ణు సహస్రనామాన్ని పఠించాలి.

డిసెంబర్ 2020 వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగములలో అనుకూల వాతావరణం ఉంటుంది. చేపట్టిన పనులను అనుకున్నవిధంగా పూర్తిచేయగలుగుతారు. అధికారుల ప్రశంసలు అందుకుంటారు. ఆరోగ్యము సహకరిస్తుంది. కుటుంబాభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. ఆర్థికంగా నష్టం రాకుండా చూసుకోవాలి. మాటవిలువని కాపాడుకోవాలి. లక్ష్మి దేవి సందర్శనం శుభాన్నిస్తుంది.

జనవరి 2021 ఆశావాద దృక్పధంతో ముందుకు సాగండి. నూతనోత్సాహం

ప్రసరించే ప్రకంపనలు మాసాంతం చేతనంగా ఉండేలా చూసుకోండి.ఎన్ని సమస్యలు ఎదురైనా పోరాడి విజయం సాధిస్తారు. బుద్ధిబలంతో ముందుకు సాగితే అనుకున్నది సిద్ధిస్తుంది. ముఖ్య విషయాల్లో నిదానమే ప్రదానం అన్న విషయాన్ని మరువరాదు. పెద్దల ఆశీర్వచనాలు లభిస్తాయి. శత్రువులతో ఆచితూచి వ్యవహరించాలి. అనవసర విషయాల్లో తలదూర్చకండి. మొహమాటాన్ని దరిచేరనీయకండి. ప్రయాణములు అనుకూలిస్తాయి. ఆదిత్య హృదయం చదివితే మంచిది.

ఫిబ్రవరి 2021 చక్కటి ప్రణాళిక మరియు సమయపాలనతో విజయ సోపానాలను చేరుకుంటారు. సమస్యలు పెరగకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. నిర్మలమైన ఆలోచనలతో బాధ్యతాయుతంగా ముందుకు సాగండి. పూర్వపుణ్యం కాపాడుతుంది. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. అస్థిర నిర్ణయాలతో ఇబ్బందులు పడతారు. వృధా ప్రయాణములు చేయాల్సి వస్తుంది. కొన్నాళ్లుగా ఇబ్బంది పెడుతున్న ఒక సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అవసరానికి సహాయం చేసేవారున్నారు. ప్రశాంతత కోసం దైవ ధ్యానం చేయడం ఉత్తమం. ఇష్టదైవారాధన శుభప్రదం.

మార్చి 2021 లక్ష్యాలను చేరుకునే క్రమంలో నైతికత మరియు నిబద్ధత అవసరం. సాహసోపేతమైన ఫలితాలు సాధిస్తారు. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. మానసికంగా దృఢంగా ఉంటారు. చేపట్టిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయగలుగుతారు. ఆర్థిక విషయాలలో సానుకూల ఫలితములు వస్తాయి. బంధుమిత్రులతో కలిసి కొన్ని కీలక పనులను పూర్తిచేయగలుగుతారు. లక్ష్మిగణపతి ధ్యానం చేస్తే మంచిది.

ఏప్రిల్ 2021 శ్రద్ధతో మీబుద్ధిని లక్ష్యముయందు లగ్నం చేయండి విజయం వరిస్తుంది. ఆత్మబలమే ఆయుధంగా ముందుకు సాగండి, ఆటంకాలు దూరమవుతాయి. చేపట్టిన పనులు ఆలస్యం కాకుండా చూసుకోవాలి. అడ్డుతగిలేవారున్నారు . మనస్సు చెడును ఊహిస్తుంది. చంచలమనస్సును జయించాలి. వివాదాలకు దూరంగా ఉండడం శ్రేయస్కరం .మాసాంతంలో అన్ని సర్దుకుంటాయి. ఈశ్వర సందర్శనం శుభప్రదం.



వృశ్చికరాశి

ఆదాయం	05	వ్యయం	05
రాజపూజ్యం	03	అవమానం	03

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం: గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

శుభకాలం

గురువు : 30.06.2020 నుండి 20.11.2020 వరకు గురువు ద్వితీయంలో ఉన్నందున ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. మంచిపనులు చేయడం ద్వారా కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కీలక విషయాల్లో పెద్దలను కలుస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది.

శని : 24.01.2020 నుండి 29.4.2022 వరకు శని తృతీయంలో ఉన్నందున విజయం సాధిస్తారు. చేపట్టే పనులను పట్టుదలతో పూర్తిచేస్తారు. బుద్ధిబలం అనుకూలిస్తుంది. స్వస్థానప్రాప్తి ఉంది. మంచి ఆరోగ్యంతో పాటు సుఖ సంతోషాలు లభిస్తాయి.

దోషకాలం

గురువు : 30.03.2020 నుండి 30.06.2020 వరకు, మరియు 20.11.2020 నుండి 06.04.2021 వరకు గురువు తృతీయంలో ఉన్నందున మాట విలువను కాపాడుకోవాలి. బంధువులతో జాగ్రత్త. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో శ్రమిస్తే కానీ సానుకూల పరిస్థితులు కనపడవు. అనుకున్నవి అనుకున్నట్లుగా జరగలేదనే కుంగిపోండి. ఆర్థిక సమస్యలతో జాగ్రత్త. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు రాహువు

అష్టమంలో ఉన్నందున అనారోగ్యం, మనోవిచారం కలుగుతాయి. అధికారులు అనుకూలంగా ఉండరు. ప్రయాణాలు చేస్తారు. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు రాహువు సప్తమంలో ఉన్నందున స్వల్పలాభం. వృథా ప్రయాణం చేయాల్సి వస్తుంది. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు ద్వితీయంలో ఉండుటచే వాక్పారుష్యం వల్ల అనేక కష్టాలు చుట్టుముడతాయి. అపకీర్తి పాలౌతారు. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు కేతువు జన్మంలో ఉండుటచే విదేశీయానం సూచితం. ధననష్టం కలుగుతుంది. ఆరోగ్య సమస్యలు, కష్టాలు వస్తాయి. కలహాలు తప్పవు. మాటవిలువను కాపాడుకోవాలి. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 శ్రమకు తగిన ఫలితాలు సొంతమవుతాయి. ఉద్యోగ వ్యవహారాల్లో అనుకూల ఫలితాలు కలవు. ఆత్మవిశ్వాసంతో చేసే పనులు వెంటనే ఫలిస్తాయి. మిత్ర సహకారం ఉంటుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందమును నింపుతుంది. అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. కొందరి ప్రవర్తన ఇబ్బంది కలిగిస్తుంది . ఆవేశాన్ని దరిచేరనీయకండి . శ్రీ వెంకటేశ్వర సందర్శనం శుభప్రదం.

ఏప్రిల్ 2020 ఆత్మవిశ్వాసంతో గెలుపు తథ్యం. సరికొత్త నవీకరణ పద్ధతులతో విజయబాట పడతారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో ఆర్థికలాభాలున్నాయి. రాజయోగ సిద్ధి ఉంది. గతంలో విమర్శించినవారే ఇప్పుడుకీర్తిస్తారు. సమాజంలో మంచి పేరు సంపాదిస్తారు. మాసాంతంలో శుభ ఫలితాలున్నాయి. ఇష్టదైవారాధన మంచి ఫలితాలను ఇస్తుంది.

మే 2020 కాలం అనుకూలిస్తోంది. ఏ పని తలపెట్టిన విజయవంతమవుతుంది .విశేషమైన శుభయోగాలున్నాయి. ఆర్థికంగా

లాభదాయకమైన ఫలితాలున్నాయి. ఒక వ్యవహారములో మీకు పెద్దల ఆశీస్సులు లభిస్తాయి. ఒక శుభవార్త మీకుమానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. ఒక పనిలో మీకు అధికారుల ప్రశంసలు లభిస్తాయి. కుటుంబ వాతావరణం ఆనందాన్నిస్తుంది. ఇష్టదేవతా సందర్శనం ఉత్తమం .

జూన్ 2020 లక్ష్యం పై దృష్టిని కేంద్రీకరించాలి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొనే దిశగా ముందుకు సాగాలి. అనుకున్నది సాధించేవరకు పోరాటాన్ని ఆపకండి. అందరినీ కలుపుకుపోవడం వల్ల పనులు త్వరగా పూర్తవుతాయి . అనవసర అంశాలతో కాలహరణం చేయకండి. ఒకవార్త మీ మనస్సుకు బాధకలిగిస్తుంది. తొందరపాటు నిర్ణయాలు పనికిరావు. ఆరోగ్యంపై శ్రద్ధ పెంచాలి. ఖర్చులు అదుపు తప్పకుండ చూసుకోవాలి. ఎవ్వరిని ప్రత్యక్షంగా విమర్శించకండి. శివ సహస్రనామం చదివితే మంచిది.

జులై 2020 చిన్నపాటి సమస్యలున్నా అంతిమంగా విజయం సాధిస్తారు. మనసులో ఉండే భయాన్ని అధిగమించాలి. చైతన్యవంతమైన ఆలోచనతో ప్రగతిని సాధిస్తారు. ఉద్యోగంలో మేలైన ఫలితాలున్నాయి. తోటివారితో కలిసి చేసే పనులు త్వరగా ఫలిస్తాయి. నిజాయితీతో అందరి మెప్పును పొందుతారు. ఆవేశాలకు పోకండి, నిదానంగా ఆలోచిస్తే పరిష్కార మార్గం దొరుకుతుంది. ప్రతి చిన్న విషయాన్ని లోతుగా ఆలోచించకండి. శ్రీ విష్ణు సహస్రనామం చదవాలి.

ఆగష్టు 2020 మీ మీ రంగాల్లో అభివృద్ధి కి సంబంధించిన శుభవార్త వింటారు. మీ ఉత్సాహాన్ని రెట్టింపుచేసే సంఘటనలు చోటుచేసుకుంటాయి. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమములలో పాల్గొంటారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తవుతాయి. ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుంది. మీ కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. గతంలో విమర్శించినవారే ఇప్పుడు కీర్తిస్తారు. ధనలాభం ఉంది. విందు వినోదాలతో కాలాన్ని గడుపుతారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఇష్టదైవారాధనశుభాన్ని చేకూరుస్తుంది.

సెప్టెంబర్ 2020 శుభఫలితాలు సొంతమవుతాయి. అనుకున్నది సాధించే వరకు విశ్రమించకండి. ఉద్యోగంలో చిన్నచిన్న ఇబ్బందులున్నా పెద్దగా

ఇబ్బందిపెట్టావు. మనసులోని కోరికలు నెరవేరుతాయి. అవసరానికి చేయూతనిచ్చేవారున్నారు. ఒక శుభవార్త వింటారు. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి.వ్యాపారంలో అభివృద్ధికోసం చేసే ప్రయోగాలు విజయవంతమవుతాయి. ఒక వార్త మీ ఇంట ఆనందాన్ని ఇస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. గణపతి ధ్యానం శుభప్రదం.

అక్టోబర్ 2020 సరైన మార్గదర్శకత్వంతో ముందుకుసాగండి తప్పక విజయం వరిస్తుంది. డబ్బుల విషయంలో జాగ్రత్త అవసరం. అనుకోని ఖర్చులు వస్తాయి. మీ ఆశయాలు సిద్ధిస్తాయి. క్రమంగా సమస్యలు తగ్గుతాయి. అవగాహనాలోపంతో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలి. దైవబలంతో ఆపదలనుండి బయటపడతారు . ముఖ్య విషయాల్లో బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. కుటుంబ సభ్యుల సలహాలు తప్పనిసరి. శాంతంగా వ్యవహరించాలి. ఇష్టదైవారాధన ఉత్తమ ఫలితాన్నిస్తుంది.

నవంబర్ 2020 అనుకూలమైన కాలం. మీమీ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదుగుతారు. అధికారుల మన్ననలు అందుతాయి. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజంలో మంచి పేరు సంపాదిస్తారు. బుద్ధి బలం బాగుంటుంది. నూతన కొనుగోళ్లు చేస్తారు. ఒక శుభవార్త వింటారు. ఆర్థికంగా లాభదాయకమైన కాలం. అధికారుల సహకారం లభిస్తుంది. ప్రయాణాలు లభిస్తాయి. మహాలక్ష్మి దేవి సందర్శనం శుభప్రదం.

డిసెంబర్ 2020 మీలోనినైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ మీకు మీరే సాటిఅన్న విధంగా ముందుకు సాగండి. కీలక విషయాల్లో ఆచితూచి ముందుకు సాగాలి. ఎలాంటి పరిస్థితులలోను మనోధైర్యాన్ని కోల్పోకండి. అవసరమునకు డబ్బు చేతికి అందుతుంది.నిందాపూర్వక దుష్టకర్మలకు దూరంగా ఉండాలి. కుటుంబ సభ్యులతో వాదులాటలకు దిగకపోవడమే మంచిది. అవసరానికి మించి ఖర్చులు పెరిగే సూచనలు ఉన్నాయి. నవగ్రహ ధ్యాన శ్లోకాలను పఠిస్తే బాగుంటుంది.

జనవరి 2021 ధైర్యే సాహసే లక్ష్మి అన్న వాక్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగండి,విజయం వరిస్తుంది. మీమీ రంగాల్లో ప్రోత్సాహకరమైన వాతావరణము ఉంటుంది. మనోబలంతో అనుకున్న ఫలితాలను సాధిస్తారు. గతంలో ఆగిన పనులను మళ్ళీ ప్రారంభిస్తారు. కీలక వ్యవహారములకు మీరు ఆశించిన ధనసాయం అందుతుంది. కీలక సమయములలో తోటివారి సహకారం అందుతుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. శివారాధన శుభప్రదం.

ఫిబ్రవరి 2021 ప్రయత్నకార్యసిద్ధి ఉంది. కొత్త ఆలోచనా విధానం తో ముందుకు సాగి విశేషమైన ఫలితాలను అందుకుంటారు.ముఖ్య విషయాల్లో ఏకాగ్రత సడలకుండా చూసుకోవాలి. మీ మనోధైర్యంతో అసాధ్యాలను సుసాధ్యం చేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. ఆర్థికంగా ఎదుగుతారు. వ్యాపారంలో లాభాలున్నాయి . బంధుమిత్రుల ఆదరాభిమానాలుంటాయి. మీ ప్రతిభతో తోటివారిని ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మికంగా శుభకాలం. దుర్గాదేవి స్తోత్రం చదివితే మంచిది.

మార్చి 2021 ఆత్మబలంతో పనులు ప్రారంభించండి అనుకూల ఫలితాలు సిద్ధిస్తాయి.బుద్ధిబలం విశేషంగా పనిచేస్తుంది. మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారు. బంధుమిత్రులతో సంతోషముగా గడుపుతారు. అనవసర ధన వ్యయం సూచితం. స్థానచలన సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్య కార్యాల్లో తోటివారి సహకారం అందుతుంది. మీ సొంత విషయాల్లోకి బయటవారిని ప్రోత్సహించకండి. వివాద రహితంగా ముందుకు సాగడం ఉత్తమం. శివారాధన మంచినిస్తుంది.

ఏప్రిల్ 2021 లక్ష్యాన్ని చేరుకునేదాకా పట్టువదలకండి. ఫలితం చేజారకుండా శ్రద్ధగా పనిచేయాలి. సహనంతో వ్యవహరిస్తే సంకల్పాలు నెరవేరుతాయి. ఆచార సంప్రదాయాలను గౌరవిస్తారు. బంధుమిత్రులను ఆదరిస్తారు. అపార్థాలకు అవకాశం ఇవ్వకండి. కుటుంబ సభ్యులతో జాగ్రత్తగా మెలగాలి. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. అనవసర ఖర్చులు చేయకండి. లక్ష్మి అష్టోత్తర పారాయణ శుభప్రదం.

ధనుస్సురాశి

ఆదాయం	08	వ్యయం	11
రాజపూజ్యం	06	అవమానం	03

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

శుభకాలం

గురువు: 30.03.2020 నుండి 30.06.2020 వరకు, మరియు 20.11.2020 నుండి 06.04.2021 వరకు గురువు ద్వితీయంలో ఉన్నందున ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. మంచి పనులు చేయడం ద్వారా కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. కీలక విషయాల్లో పెద్దలను కలుస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది.

రాహువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు రాహువు షష్ఠంలో ఉండుటచే ధైర్యంగా వ్యవహరిస్తారు. శత్రువులపై విజయం సాధిస్తారు. మంచి జరుగుతుంది. భూలాభములు చేకూరుతాయి.

దోషకాలం

గురువు: 30.06.2020 నుండి 20.11.2020 వరకు ధనుస్సులో గురువు జన్మంలో ఉన్నందున వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో శ్రద్ధగా పనిచేయాలి. లేనిచో ఇబ్బందులు, ఆటంకాలు, అవమానాలు ఎదురౌతాయి. అధికారులతో జాగ్రత్త. మాట విలువను కాపాడుకోవాలి. లేనిచో గొడవలు వస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 24.01.2020 నుండి 29.4.2022 వరకు శని ద్వితీయంలో ఉన్నందున

ఏలినాటి శనిదోషం ఉంది. చెడుపనులకు దూరంగా ఉండాలి. ఆలోచించి మాట్లాడాలి. పనులను ఒకటికి రెండుసార్లు ఆలోచించి ఆరంభించండి. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. శని ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు రాహువు సప్తమంలో ఉన్నందున స్వల్పలాభం. వృథా ప్రయాణం చేయాల్సి వస్తుంది. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు జన్మంలో ఉండుటచే విదేశీయానం సూచితం. ధననష్టం కలుగుతుంది. ఆరోగ్య సమస్యలు, కష్టాలు వస్తాయి. కలహాలు తప్పవు. మాటవిలువను కాపాడుకోవాలి. కేతు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు కేతువు వ్యయంలో ఉండుటచే చేపట్టే పనుల్లో ఆటంకాలు వస్తాయి. దారిద్ర్యం, శత్రుభయం, ధననష్టాలు సంభవిస్తాయి. కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. విదేశీయానం సూచితం. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 మిశ్రమకాలం. చేపట్టిన పనులలో ఆటంకములు ఎదురవుతాయి. అధికారులు లేదా పెద్దలను మెప్పించడానికి కాస్త కష్టపడాల్సి వస్తుంది. ముఖ్యమైన పనులను వాయిదావేయడం మంచిది. బంధుమిత్రులతో కలుపుకొని పోవడం వలన సమస్యలను అధిగమించగలుగుతారు. సమస్యలకు కుంగిపోకుండా ముందుకు వెళ్లడం మంచిది. ఆరోగ్యమును నిర్లక్ష్యం చేయకండి. స్థాన చలన సూచనలు ఉన్నాయి. అనవసరంగా ఆందోళనపడటం తగ్గించుకుంటే మంచిది. నవగ్రహ శ్లోకాలను పారాయణ చేయండి.

ఏప్రిల్ 2020 ఆశించిన ఫలితాలను రాబట్టడానికి బాగా కష్టపడాలి అవసరమునకు తగిన సహాయం అందుతుంది. ఒక వార్త మీ ఆత్మవిశ్వాసమును పెంచుతుంది. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. కొందరి ప్రవర్తన ఇబ్బంది కలిగించే విధంగా ఉంటుంది. తోటివారితో అభిప్రాయ బేధాలు రాకుండా చూసుకోవాలి. ఆగ్రహావేశాలకు పోరాదు. వ్యర్థవిషయాలకు దూరంగా ఉండాలి. బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమం.

ఆంజనేయ దండకం చదవడం ఉత్తమం.

మే 2020 చేసే పనిలో శ్రమ పెరుగుతుంది.గతంలో జరిగిన పొరపాట్ల వెనుక దాగి వున్న కారణాలను పరిష్కారమార్గాలకోసం ఎక్కువగా కృషిచేయాలి. వైరాగ్య ధోరణిని దరిచేరనీయకండి. పరీక్షా కాలంగా ఉంటుంది. మీ స్వధర్మం మిమ్మల్ని రక్షిస్తుంది. చేపట్టే పనుల్లో పట్టుదల వదలకండి. ఒక శుభవార్త మనోబలాన్ని పెంచుతుంది. ఆర్థికంగా మిశ్రమ ఫలితాలున్నాయి. బంధువులతో విభేదాలు వచ్చే సూచనలు ఉన్నాయి. అకారణ కలహ సూచన ఉంది. శాంతంగా వ్యవహరించండి. ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం. శివనామస్మరణ శుభప్రదం.

జూన్ 2020 చేపట్టిన పనులను చకచకా పూర్తిచేస్తారు. ఉత్సాహంగా ముందుకు సాగండి. శత్రువులమీద ఒక వ్యవహారములో విజయం సాధిస్తారు. ఆర్థిక అంశాల్లో ధైర్యంగా ముందుకు సాగండి. కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు పెద్దల సలహాలు తీసుకోండి. తోటివారిని కలుపుకు పోవాలి. విభేదాలకు తావివ్వకండి. కొన్ని సంఘటనలు బాధ కలిగించినా చలించకుండా దృఢంగా ఉంటారు. ఆత్మబలం తగ్గకుండా చూసుకోవాలి. ఇష్టదైవాన్ని స్మరించండి .

జులై 2020 పరిస్థితులు తారుమారు కాకుండా ముందుగా జాగ్రత్త పాడడం మంచిది . బంధుమిత్రులను ఆదరిస్తారు. ఒక ముఖ్యమైన ఆలోచనను ఆచరణలో పెడతారు. కీలక అంశాలను విశ్వసనీయ వ్యక్తులతో చర్చించి నిర్ణయాలు తీసుకోండి. అనవసర కలహాలతో అవకాశములు చేజారవచ్చు. స్థానచలన సూచనలున్నాయి. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. ఒక వార్త బాధ కలిగిస్తుంది. శివాష్టకం చదవడం మంచిది.

ఆగష్టు 2020 మీమీ రంగాల్లో ఆచి తూచి ముందుకు సాగాలి. శ్రమ పెరుగుతుంది. కీలక వ్యవహారములలో పెద్దలను కలుస్తారు. నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. అనవసర ఖర్చులను అడ్డుకట్ట వేయకండి. ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం. కొన్ని సందర్భాల్లో మీ ప్రమేయం లేకుండానే మిమ్మల్ని నిందిస్తారు. బంధువులతో వాద ప్రతివాదులు చేయకండి. కీలక నిర్ణయాలు తీసుకునే తప్పుడు స్థిర చిత్తంతో వ్యవహరిస్తే సత్ఫలితాలు సొంతమవుతాయి. శ్రీసూర్యఆరాధన శుభప్రదం.

సెప్టెంబర్ 2020 చేపట్టిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేస్తారు. నమ్మకమే పెట్టుబడిగా పనిచేయండి. కీలక వ్యవహారములలో కుటుంబ సభ్యుల సలహాలు మేలుచేస్తాయి. అస్థిర నిర్ణయాలతో ఇబ్బందికి గురవుతారు. ఆర్ధికవ్యవహారాల్లో మొహమాటాన్ని రానీయకండి. ఒక శుభవార్త మీ ఆత్మవిశ్వాసమును పెంచుతుంది. శత్రువులపై మీరే విజయం సాధించగలుగుతారు. కొన్ని విషయాల్లో సందర్భానుసారంగా ముందుకు సాగండి. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన శుభప్రదం.

అక్టోబర్ 2020 అనుకున్న సమయానికి పనులను పూర్తిచేస్తారు. శ్రమ పెరుగుతుంది. గొప్ప ప్రయత్న బలంతో ఆస్తిని వఅద్ధి చేస్తారు. బాధ్యతల్ని సమర్ధవంతంగా నిర్వర్తిస్తారు. లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో అడ్డుతగిలేవారున్నారు. సంయమనం పాటిస్తూ మంచి ఫలితాలు సాధించండి. సుఖసంతోషాలున్నాయి. వాదోపవాదాలతో కాలాన్ని వఅధాచేయకండి. విందు వినోద కార్యాల్లో పాల్గొంటారు. ఆధ్యాత్మిక సంపదను పెంచండి. ఈశ్వర ధ్యానం శుభప్రదం.

నవంబర్ 2020 సంకల్ప బలం ఎంత ప్రబలంగా ఉంటే ఫలితం అంత గొప్పగా ఉంటుంది. ఆటంకాలు పెరగకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. కీలక వ్యవహారాల్లో కుటుంబ సభ్యుల సహకారం మంచినిస్తుంది. అనవసర ధనవ్యయం సూచితం. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. చంచలబుద్ధితో నిర్ణయములు తీసుకోకండి. చేయని పొరపాటుకు భాద్యత వహించాల్సి వస్తుంది. సహనాన్ని కోల్పోరాదు. బంధువులతో వాదనలకు దిగడం వలన విభేదాలు వచ్చే సూచనలు ఉన్నాయి. శివారాధన శుభప్రదం .

డిసెంబర్ 2020 సుశిక్షితమైన మనస్సుతో లక్ష్యాలను చేరుకుంటారు. మీరు పనిచేసే రంగంలో ప్రోత్సాహకర వాతావరణము ఉంటుంది. మీ అధికార పరిధి పెరుగుతుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందమును నింపుతుంది. భవిష్యత్ ప్రణాళికలు వేస్తారు. బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు వచ్చే సూచనలు ఉన్నాయి. ఆగ్రహావేశాలకు పోరాదు. స్వల్ప అనారోగ్య సమస్యలు ఇబ్బందిపెడతాయి. కొందరి ప్రవర్తన కాస్త బాధ కలిగిస్తుంది. అధికారులతో జాగ్రత్తగా ఉండాలి. లక్ష్మి అష్టోత్తర శతనామావళి పఠిస్తే బాగుంటుంది.

జనవరి 2021 మీలోని సౌశీల్యాన్ని పూర్తిగా వికసించనివ్వండి. శత్రువులపై మీదే పైచేయి అవుతుంది. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువుల సహకారం ఉంటుంది. సందర్భానుసారంగా ముందుకు సాగితే ఇబ్బందులు తగ్గుతాయి.మిమి రంగాల్లో స్థిరమైన ఫలితాలున్నాయి. ముఖ్య విషయాల్లో వినూత్నంగా ఆలోచించి మంచి ఫలితాలను సాధిస్తారు. కుటుంబసభ్యులతో ఆనందాన్ని పంచుకుంటారు. వివాదాకు దూరంగా ఉండాలి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. శివారాధన శక్తినిస్తుంది.

ఫిబ్రవరి 2021 అభిలాషలు నెరవేరుతాయి. ఆర్థికంగా లాభదాయకమైన కాలం. పట్టుదలతో వ్యవహరించి పనులను పూర్తిచేస్తారు. మీకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తిచేస్తారు. సమయానికి సహాయం చేసేవారున్నారు. సమయానుకూలంగా ముందుకు సాగండి. అనవసర విషయాల గూర్చి యోచించకండి. పెద్దల ఆశీర్వచనాలు మిమ్మల్ని రక్షిస్తూ ఉంటాయి. కనకదుర్గాదేవి సందర్శనం విఘ్నాలను తొలగిస్తుంది .

మార్చి 2021 మొదలు పెట్టబోయే పనుల్లో విస్పష్ట అవగాహన ఉండాలి. ఆర్థిక వ్యవహారములలో మీకు అనుకూలమైన ఫలితములు వస్తాయి. వ్యాపారంలో లాభదాయకమైన ఫలితాలున్నాయి. బంధుమిత్రులతో కలిసి శుభకార్యక్రమములలో పాల్గొంటారు. గొప్ప మనస్సుతో చేసే పనులు వెంటనే సిద్దిస్తాయి. ఒక వ్యవహారములో మీ ప్రతిభకు ప్రశంసలు లభిస్తాయి. శతృవర్గంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. సమయానికి నిద్రాహారాలు అవసరం. శ్రీ విష్ణుసహస్రనామం చదవడం మంచిది.

ఏప్రిల్ 2021 ముఖ్య విషయాల్లో వివిధ సంభావ్యతలను పరిక్షించిన తరువాతే ముందడుగు వేయండి. ఒక వ్యవహారములో మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. సృజనాత్మకమైన ఆలోచనలతో గొప్ప విజయాలను సాధిస్తారు. ముఖ్య విషయములలో తోటివారి సహకారం తీసుకోవడం ఉత్తమం. కొన్ని కీలకమైన పనులలో పురోగతి ఉంటుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలుంటాయి. కొన్ని సంఘటనలు ఆలోచింపచేసేవిధంగా ఉంటాయి. ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది. ఆదాయం బాగుంటుంది. ఈశ్వర నామస్మరణ శుభప్రదం.

మకరరాశి

ఆదాయం	11	వ్యయం	05
రాజపూజ్యం	02	అవమానం	06

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

శుభకాలం

రాహువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు రాహువు షష్ఠంలో ఉండుటచే ధైర్యంగా వ్యవహరిస్తారు. శత్రువులపై విజయం సాధిస్తారు. మంచి జరుగుతుంది. భూలాభములు చేకూరుతాయి.

కేతువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు కేతువు లాభంలో ఉన్నందున పశులాభం, భోజన సౌఖ్యం ఉంటుంది. వస్తు, వస్త్ర ప్రాప్తితో పాటు లాభాలు, విజయాలు చేకూరుతాయి.

దోషకాలం

గురువు: 30.03.2020 నుండి 30.06.2020 వరకు, మరియు 20.11.2020 నుండి 06.04.2021 వరకు గురువు జన్మంలోఉన్నందున వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో శ్రద్ధగా పనిచేయాలి. లేనిచో ఇబ్బందులు, ఆటంకాలు, అవమానాలు ఎదురౌతాయి. అధికారులతో జాగ్రత్త. మాట విలువను కాపాడుకోవాలి. లేనిచో గొడవలు వస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

గురువు: 30.06.2020 నుండి 20.11.2020 వరకు గురువు వ్యయంలో ఉన్నందున ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. శుభకార్యాలవల్ల ధనవ్యయం అధికమవుతుంది. స్థాన చలన సూచితం. ఆర్థిక ఇబ్బందులు కలవు. పశు

నష్టం. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 24.01.2020 నుండి 29.4.2022 వరకు శని జన్మంలో ఉన్నందున ఏలినాటి శనిదోషం ఉంది. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. అపకీర్తి రాకుండా వ్యవహరించండి. ఆలోచనలో స్పష్టత అవసరం. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థికంగా నియంత్రణ అవసరం.

కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు వ్యయంలో ఉండుటచే చేపట్టే పనుల్లో ఆటంకాలు వస్తాయి. దారిద్ర్యం, శత్రుభయం, ధననష్టాలు సంభవిస్తాయి. కంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. విదేశీయానం సూచితం. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

రాహువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు రాహువు పంచమంలో ఉండుటచే అకాలభోజనం, సంతానంతో గొడవలు. స్వల్పగౌరవం, సన్మానాలు కలవు.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 కొత్త వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక వ్యవహారములో మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. కొన్ని కీలకమైన పనులలో పురోగతి ఫర్వాలేదనిపిస్తుంది. సత్సాంగత్యం ఏర్పడుతుంది. గొప్పవ్యక్తులతో కాలాన్ని గడుపుతారు. కుటుంబసభ్యుల సలహాలు మేలుచేస్తాయి. కొన్ని సంఘటనలు మీకు మనోవిచారమును కలిగిస్తాయి. అనవసర ఆలోచనలను మదిలోకి రానీయకండి. వ్యాపారంలో అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటే మంచి చేకూరుతుంది. ఇష్టదైవారాధన శుభప్రదం.

ఏప్రిల్ 2020 సర్వోత్కృష్టమైన కాలం. మొదలుపెట్టిన పనిలో విజయావకాశాలు పెరుగుతాయి. పవిత్రమైన భావనలతో మంచి ఫలితాన్ని సాధిస్తారు. కృషి ఫలిస్తుంది. మనోధైర్యంతో చేసే పనులు సత్ఫలితాన్నిస్తాయి. శుభ కార్యక్రమములలో పాల్గొంటారు. ధనధాన్యాది లాభాలున్నాయి. బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారు. నూతన వస్తువులు కొంటారు. శత్రువులపై నైతిక విజయాన్ని సాధిస్తారు. ఒక వార్త మనోబలాన్ని పెంచుతుంది. శివాష్టోత్తర శతనామావళి చదవడం శుభప్రదం.

మే 2020 అవ్యతిరిక్తమైన ఆలోచనలతో పనిచేయండి మంచి ఫలితాలు సిద్ధిస్తాయి. ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ముఖ్య విషయల్లో ఓర్పుగా వ్యవహరించాలి. చేసే పనిలో స్పష్టత చాల అవసరం. వత్తిడిని దరిచేరనీయకండి. వ్యాపారంలో ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్తగా ముందుకు సాగాలి. ఒక వ్యవహారములో తోటివారి సహకారం అందుతుంది.మాసం మధ్యలో కీలక వ్యవహారాల్లో అనుభవజ్ఞుల సలహాలు చాలావరకు మేలుచేస్తాయి. ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం. శివారాధన శుభప్రదం .

జూన్ 2020 చక్కటి క్రియాశీలతతో విజయబాటపడతారు. కీలక విషయాల్లో అవగాహన పెరుగుతుంది. మీమీ రంగాల్లో ప్రోత్సాహకర వాతావరణం ఉంటుంది. తోటివారి సహకారంతో మీ ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందమును నింపుతుంది. మాసంమొదట్లో శుభపరిణామాలు చోటుచేసుకంటాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. శారీరక శ్రమ పెరుగుతుంది.బుద్ధిబలం బాగుంటుంది. ముఖ్య విషయాల్లో అనుకున్న ఫలితాలు సిద్ధిస్తాయి. దూరప్రయాణాల్లో తగు జాగ్రత్తలు అవసరం. శ్రీవేంకటేశ్వరస్వామి సందర్శనం శుభప్రదం.

జులై 2020 గొప్ప ఆత్మవిశ్వాసంతో, అభేద్యమైన అడ్డంకులను సైతం చీల్చుకుని ముందుకుసాగి అనుకున్నది సాధిస్తారు. పెద్దల ధ్రుష్టిని మీరు ఆకర్షిస్తారు. ఆర్థికంగా శుభఫలితాలున్నాయి. ఒక శుభవార్త వింటారు. నూతన వస్తువులు కొంటారు. వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగములలో మీ ఆత్మవిశ్వాసమును పెంచే సంఘటనలు జరుగుతాయి. శ్రేయోభిలాషుల అభిప్రాయాలు మేలుచేస్తాయి. ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు. అక్కరులేని అంశాలలో సమయాన్ని వృధా చేయకండి. శివ ధ్యానం శుభప్రదం.

ఆగష్టు 2020 సచ్ఛీలంతో శక్తిని సంతరించుకున్న సంకల్పబలమే మీ విజయానికి మూలం. శ్రమ పెరుగుతుంది. ఆందోళన చెందకుండా ముందుకు సాగండి. కీలక నిర్ణయాలు తీసుకునేప్పుడు ముందుచూపుతో వ్యవహరించాలి. ఉత్సాహాన్ని నీరుగార్చాలని చూసేవాళ్లున్నారు. ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగితే సమస్యలు దూరమవుతాయి. అవసరమునకు డబ్బు చేతికి అందుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి. ఆత్మీయుల సూచనలతో

మేలు జరుగుతుంది. సందర్శనం శుభప్రదం.

సెప్టెంబర్ 2020 మిశ్రమ ఫలితాలున్నాయి. నిమ్నస్థాయి మనస్సుతో ఉండకండి. ఉత్సాహంగా ముందుకుసాగండి. విషయాల అర్థం, ఆంతర్యం గ్రహించి కాలానుగుణంగా ముందుకు సాగితే సత్ఫలితాలు సిద్ధిస్తాయి. ఆదాయం బాగుంటుంది, ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. మీకు కొత్త బాధ్యతలు వస్తాయి. చేపట్టే పనుల్లో వత్తిడి పెరగకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే మంచి ఫలితాలు అందుకుంటారు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. గణపతి ఆరాధన మంచిది .

అక్టోబర్ 2020 ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోండి మీలోని దివ్యత్వం అభివ్యక్తమవుతంది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనుకున్న పనులను పూర్తిచేస్తారు. బుద్ధిబలంతో సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. ప్రశాంతంగా అలోచించి నిర్ణయాలను తీసుకోవాలి.ఆర్థికంగా శుభఫలితాలున్నాయి. విందు,వినోద కార్యక్రమాల్లో పాల్గంటారు. ఆరోగ్యం ఫరవాలేదనిపిస్తుంది. ఆత్మీయులతో మాటపట్టింపులకు పోరాదు. ఇష్టదైవారాధన శుభప్రదం.

నవంబర్ 2020 సాహసోపేతమైన శుభఫలితాలున్నాయి. మొదలుపెట్టిన పనులలో ఇబ్బందులను అధిగమిస్తారు. తోటివారి సహకారం ఉంటుంది. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. విందు వినోద కార్యక్రమములలో పాల్గంటారు. మీ బుద్ధిబలంతో కీలక వ్యవహారములలో సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి ప్రశంసలను అందుకుంటారు. కుటుంబంలో సభ్యులతో విభేదాలు వచ్చే అవకాశము ఉంది. ఒక సంఘటన బాధ కలిగిస్తుంది. సుబ్రహ్మణ్య స్వామిని దర్శించడం మంచిది.

డిసెంబర్ 2020 మీలోని వివేచనా శక్తితో ముందుకు సాగండి విజయావకాశాలు మెరుగవుతాయి. కీలక సమయాలలో స్థిరమైన నిర్ణయాలు అవసరం. అవసరమునకు తగిన సహాయం అందుతుంది. ఆర్థిక వ్యవహారములలో జాగ్రత్తగా ఉండాలి. కుటుంబ వ్యవహారములలో ఆచితూచి వ్యవహరించాలి. ఆగ్రహావేశాలకు దూరంగా ఉండాలి. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. గిట్టని వారి మాటలను విస్మరించండి. ఇష్టదైవనామస్మరణ శక్తినిస్తుంది.

జనవరి 2021 మంచి భావనలతో దుష్టసంస్కారాలను నిరోధించండి. చేపట్టిన పనులలో ఎన్ని ఆటంకములు ఎదురైన మీ ఆదర్శాన్ని వదిలిపెట్టకండి. భవిష్యత్ ప్రణాళికలు వేస్తారు. తర్కపూర్వకమైన ఆలోచనలతో నష్టాన్ని నివారించవచ్చు. ఒక శుభవార్త మీ మనోధైర్యమును పెంచుతుంది. కొన్ని విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వెళ్లకపోవడం వలన ఇబ్బందులను ఎదుర్కొంటారు. తోటివారి సహకారం తీసుకుంటే మంచిది. నూతన వస్తువులు కొంటారు. స్థానచలన సూచనలు ఉన్నాయి. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. ఈశ్వర సందర్శనం శుభప్రదం.

ఫిబ్రవరి 2021 శ్రమ ఫలిస్తుంది. సమయస్ఫూర్తిని ప్రదర్శించండి. తోటివారి సహకారంతో స్థిరమైన ఫలితాలను అందుకుంటారు. కీలక వ్యవహారములలో కుటుంబ సభ్యుల సలహాలు మంచినిస్తాయి. ఊహాలోకంలో ఉండకుండా వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలి. వ్యాపారంలో మిశ్రమఫలితాలున్నాయి. శత్రుదోషం ఉంది. అవసరమునకు ఆదుకునేవారున్నారు. కొన్ని సంఘటనలు బాధ కలిగిస్తాయి. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. సూర్యస్తుతి శుభప్రదం.

మార్చి 2021 కుశాగ్రబుద్ధితో తీసుకునే నిర్ణయాలు ఫలిస్తాయి. అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యవిషయాల్లో తీసుకునే నిర్ణయాలు ఆరంభ శూరత్వం కాకుండా చూసుకోవాలి. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. వాదప్రతివాదాల జోలికి పోకుండా ఉండటం మేలు. ఒక వార్త బాధ కలిగిస్తుంది. కుటుంబంలో కొన్ని సమస్యలు వస్తాయి. ఆశించిన ఫలితం దగ్గరలోనే ఉంది. మాసాంతంలో మంచి చేకూరుతుంది. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్తోత్ర పారాయణ చేయడం మంచిది.

ఏప్రిల్ 2021 మీలోని నిర్ణయాత్మక సమర్థతతో పనులను త్వరగా పూర్తిచేస్తారు. మీరు పనిచేసే రంగాల్లో మీకు అనుకూలమైన నిర్ణయాలు వెలువడతాయి. కుటుంబ వాతావరణము అనుకూలముగా ఉంటుంది. అనుకున్నపనులను అనుకున్నట్టు పూర్తిచేసి అందరి ప్రశంసలను అందుకుంటారు. మాసంమధ్యలో ఒక ఆటంకం ఎదురౌతుంది. శారీరక శ్రమ కాస్త పెరుగుతుంది. బంధుమిత్రులతో విభేదాలు రావచ్చు. ఆంజనేయ ప్రార్థన శుభప్రదం.



కుంభరాశి

ఆదాయం	11	వ్యయం	05
రాజపూజ్యం	05	అవమానం	06

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం: గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

శుభకాలం

గురువు: 30.06.2020 నుండి 20.11.2020 వరకు గురువు లాభంలో ఉన్నందున సమాజంలో కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు, మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. గత కొంత కాలంగా పరిష్కారం కాని కొన్ని పనులు వెంటనే పరిష్కారమవుతాయి. శత్రువులపై విజయం సాధిస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు. ఆరోగ్యం బాగుంటుంది. అన్నిటా మీదే విజయం. మంత్రసిద్ధి కలుగుతుంది. సుఖశాంతులతో బాటు భోగాలు అనుభవిస్తారు.

కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు లాభంలో ఉన్నందున పశులాభం, భోజన సౌఖ్యం ఉంటుంది. వస్తు, వస్త్ర ప్రాప్తితో పాటు లాభాలు, విజయాలు చేకూరుతాయి.

కేతువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు కేతువు దశమంలో ఉన్నందున చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. భోజన సౌఖ్యం సంతోషం కలదు. శరీరబలం పెరుగుతుంది. సర్వత్రా సుఖం లభిస్తుంది.

దోషకాలం

గురువు: 30.03.2020 నుండి 30.06.2020 వరకు, మరియు

20.11.2020 నుండి 06.04.2021 వరకు గురువు వ్యయంలోఉన్నందున ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. శుభకార్యాలవల్ల ధనవ్యయం అధికమవుతుంది. స్థాన చలన సూచితం. ఆర్థిక ఇబ్బందులు కలవు. పశు నష్టం. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

శని : 24.01.2020 నుండి 29.4.2022 వరకు శని వ్యయంలో ఉన్నందున ఏలినాటి శని దోషం కలదు. ఆలోచించి మాట్లాడాలి. లేనియెడల అపకీర్తిని మూటగట్టుకుంటారు. భోజన సౌఖ్యం ఉండదు. మనస్తాపం చెందుతారు. ప్రతి విషయంలోనూ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. శ్రమ జీవనం, అనారోగ్య సమస్యలు వస్తాయి. శని ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు రాహువు పంచమంలో ఉండుటచే అకాలభోజనం, సంతానంతో గొడవలు. స్వల్పగౌరవం, సన్మానాలు కలవు.

రాహువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు రాహువు చతుర్థంలో ఉన్నందున మనస్సును నిశ్చలంగా ఉంచుకోవాలి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయి. మొదలుపెట్టిన పనిలో సత్ఫలితాలను పొందుతారు. ఆస్తిని అభివఅద్ధి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని సంఘటనలు మీ ఆత్మవిశ్వాసమును పెంచుతాయి. శత్రువులపై మీదే పైచేయి అవుతుంది. కీలక వ్యవహారములలో ముందడుగు పడుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమములలో పాల్గొంటారు. తోటివారి వల్ల మంచి జరుగుతుంది. ఆత్మీయుల సహకారం ఉంటుంది. అనవసర విషయాల్లో తలదూర్చకండి. ప్రయాణాలు విజయవంతమవుతాయి. శివారాధన శుభప్రదం.

ఏప్రిల్ 2020 మిమి రంగాల్లో నిష్క్రియాత్మక వైఖరిని రానీయకండి. చురుకైన ఆలోచనావిధానంతో అభివృద్ధిని సాధిస్తారు.వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగములలో పరిస్థితులు తారుమారు కాకుండా ముందు జాగ్రత్త తో వ్యవహరించాలి. కీలక విషయాల్లో ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. బంధుమిత్రులను ఆదరిస్తారు. ఒక ముఖ్యమైన ఆలోచనను ఆచరణలో పెడతారు. స్థానచలన సూచనలున్నాయి. ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. విష్ణు సహస్రనామం చదవడం మంచిది.

మే 2020 తోటివారిని కలుపుకుపోతూ సంఘటితంగా ముందుకుసాగండి కార్యాలు వెంటనే సిద్ధిస్తాయి. ఉత్సాహంగా ఉంటారు. ఆర్థికంగా ఎదుగుతారు. ముఖ్య విషయాల్లో ఏకాగ్రత సడలకుండా చూసుకోవాలి. మీ మనోధైర్యంతో అసాధ్యాలను సుసాధ్యం చేస్తారు. చిన్న చిన్న ఇబ్బందులున్నా అవి మీకు అడ్డురావు. బంధుమిత్రుల ఆదరాభిమానాలుంటాయి. నూతనోత్సాహంతో మంచి భవిష్యత్తు కలుగుతుంది. మీ ప్రతిభతో తోటివారిని ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మికంగా శుభకాలం. మాసాంతంలో మేలు జరుగుతుంది. లక్ష్మి దేవి స్తోత్రం చదివితేమంచిది.

జూన్ 2020 మిశ్రమ కాలం. తలపెట్టిన పనుల్లో ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తపడాలి. అవ్యవహారిక నిర్ణయాలతో ఇబ్బంది పడతారు. మనోధైర్యంతో ఒక ముఖ్యమైన పనిని ఎట్టకేలకు పూర్తిచేయగలుగుతారు. ఒక వార్త బాధ కలిగిస్తుంది. దూర ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరం. కొన్ని సంఘటనలు నిరుత్సాహ పరుస్తాయి. ఎవ్వరితోను వాదోపవాదాలు చేయకండి. చిన్న చిన్న విషయాలను ఎక్కువగా పట్టించుకోకండి. ఆరోగ్యం పై శ్రద్ధ అవసరం. ప్రశాంత చిత్తంతో ముందుకుసాగితే అన్ని సర్దుకుంటాయి. శివారాధన శుభప్రదం.

జులై 2020 ఒక శుభవార్త వింటారు. ప్రణాళికలను అనుసరించి ఒక వ్యవస్థత రూపంలో సంపూర్ణంగా పనులను పూర్తిచేస్తారు. బంధుమిత్రుల సహకారం ఉంటుంది. సమయానికి తగిన ఆహారం , విశ్రాంతి తీసుకోవాలి. ప్రయాణములు తప్పకపోవచ్చును. కానీ, అందులో వృథా ఖర్చులు వస్తాయి. అనవసరముగా ఆందోళనపడతారు. పైఅధికారుల దగ్గర జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎవ్వరినీ అతిగా నమ్మకండి. గోసేవ చేయాలి. ఇష్టదైవం సందర్శనం చేస్తే మంచిది.

ఆగష్టు 2020 అనుకూలమైన గ్రహబలం ఉంది. ఆర్థికంగా అనుకూలమైన సమయం. సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయి. ఉద్యోగ వ్యాపారాల్లో మంచి పురోగతి ఉంటుంది. సమాజంలో ఆదరాభిమానాలు పెరుగుతాయి. ఆత్మవిశ్వాసాన్ని పెంచే సంఘటనలు చోటుచేసుకుంటాయి. మొదలుపెట్టిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేస్తారు. పెద్దల సహకారం ఉంటుంది. తోటి వారితోకలిసి ఆనందాన్ని పంచుకుంటారు. ముఖ్యమైన సందర్భాల్లో మొహమాటం లేకుండా స్పష్టంగా ఉండటమే మేలు. దుర్గా దేవి నామస్మరణ ఉత్తమఫలితాన్నిస్తుంది.

సెప్టెంబర్ 2020 మీరు పనిచేసే రంగంలో ప్రోత్సాహకరమైన వాతావరణము ఉంటుంది. విజయావకాశాలు మెరుగ్గా ఉన్నాయి. భవిష్యత్ ప్రణాళికలు వేస్తారు. విందు వినోద కార్యక్రమములలో పాల్గంటారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక శుభవార్త మీ ఆత్మవిశ్వాసమును పెంచుతుంది .ప్రయాణాలు కలిసివస్తాయి. లక్ష్మి ఆరాధన శుభప్రదం.

అక్టోబర్ 2020 మంచి భావనలతో ముందుకు సాగండి. చక్కటి బుద్ధిబలంతో సందర్భోచితంగా కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆర్థికంగా జాగ్రత్త పడాలి. మోసపూరితమైన వాతావరణం నెలకొంటుంది. ఎవ్వరిని అతిగా నమ్మకండి. అనవసర అంశాల్లో సమయాన్ని వెచ్చించకండి. ప్రయాణములలో ఆటంకములు ఉంటాయి. మనశ్శాంతి కోల్పోకుండా జాగ్రత్తపడాలి. మాసాంతంలో ఒకవార్త ఆనందాన్నిస్తుంది. ఈశ్వరుణ్ణి ఆరాధిస్తే మంచిది.

నవంబర్ 2020 సంతులిత అభివృద్ధిని సాధిస్తారు. మీకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పూర్తిచేస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక శుభవార్త మీ ఇంట్లో ఆనందాన్ని నింపుతుంది. మానసికముగా ద్రుఢముగా ఉంటారు. అధికారుల సహకారం అందుతుంది. కొన్ని సంఘటనలు మిమ్మల్ని నిరుత్సాహపరుస్తాయి, కాబట్టి అప్రమత్తముగా ఉండాలి. కీలక విషయాల్లో అప్రమత్తత అవసరం . మనోబలం తగ్గకుండా చూసుకోవాలి. దుర్గారాధన శుభప్రదం.

డిసెంబర్ 2020 తోటివారి సహాయ సహకారాలు అందుతాయి. అధికారుల అనుగ్రహం పొందడానికి కాస్త కష్టపడాల్సి వస్తుంది. బంధుమిత్రులతో కలుపుకొని పోవడం వలన సమస్యలను అధిగమించగలుగుతారు. సమస్యలకు కుంగిపోకుండా మనోబలంతో ముందుకు సాగండి అన్ని సర్దుకుంటాయి. ఆరోగ్యమును నిర్లక్ష్యం చేయకండి. స్థాన చలన సూచనలు ఉన్నాయి. అనవసరంగా ధన వ్యయం తగ్గించుకుంటే మంచిది. శ్రీవిష్ణు ఆరాధన శుభాన్నిస్తుంది .

జనవరి 2021 ప్రయత్నకార్యసిద్ధి ఉంది. ఉత్తమ భవిష్యత్తు కలదు. బుద్ధిబలంతో ఆటంకాలను ఎదుర్కొంటారు. పట్టుదలతోపని చేసి లక్ష్యాన్ని

చేరుకుంటారు. నిర్ణయాలను తీసుకునేప్పుడు కుటుంబ సభ్యుల సలహాలు ఉపకరిస్తాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. ఒత్తిడిని దరిచేరనీయకండి. మృదు భాషణం వల్ల కలహాలు దరిచేరవు. ఈశ్వరారాధన శుభాన్నిస్తుంది.

ఫిబ్రవరి 2021 మిశ్రమ ఫలితాలున్నాయి. ఆర్థికంగా ఇబ్బందిపడకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. మొహమాటంవల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. మీ ఆత్మవిశ్వాసం మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. ప్రయత్నానికి తగ్గ ప్రతిఫలాలున్నాయి. ముఖ్య విషయాల్లో ద్వంద్వ ప్రవృత్తితో సమయాన్ని వృధా కాకుండా చూసుకోవాలి. శ్రేయోభిలాషుల సూచనలు మేలుచేస్తాయి. మాసంమధ్యలో ఒక వార్త ఆనందాన్నిస్తుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. లక్ష్మి గణపతి సందర్శనం ఉత్తమ ఫలితాన్ని ఇస్తుంది.

మార్చి 2021 శ్రమతో కూడిన ఫలితాలుంటాయి. పెద్దల సహకారంతో ఒక ముందడుగు వేస్తారు. తెలివిగా వ్యవహరించి శత్రువుల మీద పైచేయి సాధిస్తారు . సమాజంలో గౌరవమర్యాదలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు కుటుంబ సభ్యులతో సంప్రదించి ముందడుగు వేయడం ఉత్తమం. ముఖ్యవిషయాల్లో యదార్థవాదులై ఉండండి మంచి జరుగుతుంది. అనవసర భయాందోళనలు మానసికప్రశాంతతను తగ్గిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. లక్ష్మీదేవి సందర్శనం మానసిక శక్తిని పెంచుతుంది.

ఏప్రిల్ 2021 చేపట్టిన పనుల్లో అంకితభావంతో ముందుకు సాగండి విజయం వరిస్తుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో సంతోషాన్ని నింపుతుంది. ఒక ముఖ్య వ్యవహరములో ఆర్ధిక సాయం అందుతుంది. కీలక నిర్ణయాల్లోచాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. అధికారులనుండి వత్తిడి పెరుగుతుంది. అపార్థాలకు తావివ్వకండి. ఒక మెట్టు తగ్గి మాట్లాడితే సమస్యలు తగ్గుముఖం పడతాయి. గతంలో నిర్లక్ష్యము చేసిన అనారోగ్య సమస్యలు కాస్త ఇబ్బందిపెడతాయి. నవగ్రహ స్తోత్రము చదివితే బాగుంటుంది.

మీనరాశి

ఆదాయం	08	వ్యయం	11
రాజపూజ్యం	01	అవమానం	02

గోచార ఫలితం : జన్మరాశి నుండి వర్తమాన గ్రహస్థితిని అనుసరించి ఫలితం ఉండును.

సంవత్సర ఫలం : గురువు 2,5,7,9, 11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిచ్చును. శని 3, 6, 11, రాహు,కేతువులు 3, 6, 10,11 రాశులలో ఉన్నప్పుడు శుభాన్నిస్తారు.

శుభకాలం

గురువు: 30.03.2020 నుండి 30.06.2020 వరకు, మరియు 20.11.2020 నుండి 06.04.2021 వరకు గురువు లాభంలో ఉన్నందున గత కొంత కాలంగా పరిష్కారం కాని కొన్ని పనులు వెంటనే పరిష్కారమవుతాయి. కీర్తి పెరుగుతుంది. మీ ప్రతిభకు గుర్తింపు, మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. శత్రువులపై విజయం సాధిస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు. ఆరోగ్యం బాగుంటుంది. అన్నిటా మీదే విజయం. మంత్రసిద్ధి కలుగుతుంది. సుఖశాంతులతో బాటు భోగాలు అనుభవిస్తారు.

కేతువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు కేతువు దశమంలో ఉన్నందున చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. భోజన సౌఖ్యం సంతోషం కలదు. శరీరబలం పెరుగుతుంది. సర్వత్రా సుఖం లభిస్తుంది.

రాహువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు రాహువు తృతీయంలో ఉన్నందున ఆరోగ్యం కుదుటపడుతుంది. ధనలాభం కలుగుతుంది. కీర్తి పెరుగుతుంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోదరులతో అనుకూలంగా ఉండాలి.

శని : 24.01.2020 నుండి 29.4.2022 వరకు శని లాభంలో ఉన్నందున చేపట్టే పనుల్లో విజయం సాధిస్తారు. సంతానాభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. మంచి ఆరోగ్యం లభిస్తుంది. అవసరానికి డబ్బు చేతికి అందుతుంది. సుఖ సంతోషాలు ఉంటాయి. అదృష్టం వరిస్తుంది.

దోషకాలం

గురువు: 30.06.2020 నుండి 20.11.2020 వరకు గురువు దశమంలో ఉన్నందున విజయం సాధించడంలో విఘ్నాలు అధికమవుతాయి. పరిస్థితుల ప్రభావం వల్ల పనులు ఆలస్యమవుతాయి. అదృష్టం దూరమవుతుంది. కాలం సహకరించదు. ఆర్థిక సమస్యలు పెరుగుతాయి. ధనధాన్య నష్టం సూచితం. వృథా సంచారాలు చేయాల్సి వస్తుంది. భయం, బంధు దూషణం ఉంటాయి. గురు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

రాహువు : సంవత్సరారంభం నుండి 22.09.2020 వరకు రాహువు చతుర్థంలో ఉన్నందున మనస్సును నిశ్చలంగా ఉంచుకోవాలి. రాహు ధ్యానశ్లోకం చదువుకోవాలి.

కేతువు : 23.09.2020 నుండి 12.4.2022 వరకు కేతువు నవమంలో ఉన్నందున చేపట్టే పనుల్లో అభివృద్ధి తక్కువ. ప్రయాణాలు చేస్తారు. కేతు ధ్యాన శ్లోకం చదువుకోవాలి.

నెలవారీ ఫలితాలు

మార్చి 2020 మనోధైర్యం తగ్గకుండా చూసుకోవాలి. మంచి మనస్సుతో తీసుకున్న నిర్ణయాలు గొప్ప లాభాన్నిస్తాయి. చేపట్టిన పనులలో ఆటంకములు ఎదురైనా అధిగమించే ప్రయత్నము చేస్తారు. ఒక ముఖ్యమైన పని మీరు అనుకున్నట్టుగా జరుగుతుంది. ఒక వ్యవహారములో మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. బంధువులతో మాటపట్టింపులకు పోరాదు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. అధికారులతో కాస్త అప్రమత్తముగా ఉండాలి. ప్రయాణాల్లో జాగ్రత్త. సూర్య స్తుతి శక్తినిస్తుంది.

ఏప్రిల్ 2020 సంకల్పించిన పనులను చలాకీగా పూర్తిచేస్తారు. తోటివారి సహకారంతో ఆటంకాలను ఎదుర్కొంటారు. కోరికలు నెరవేరుతాయి. కొత్త పనులను మొదలుపెడతారు. శుభకార్యక్రమములలో ఆనందంగా గడిపుతారు. నూతన వస్తువులు కొంటారు. అధికారులు మీకు అనుకూలమైన ఒక కీలక నిర్ణయమును తీసుకుంటారు. మీరు ఎన్నాళ్ళనుంచో చేయాలనుకుంటున్న ఒక ముఖ్యమైన పనిని పూర్తిచేస్తారు. కాలాన్ని ఉత్సాహంగా గడుపుతారు. తోటివారికి మంచిజరిగేవిధంగా ఆలోచిస్తారు. సూర్య ఆరాధన శుభప్రదం.

మే 2020 గ్రహబలం సంపూర్ణంగా ఉన్నది. ప్రగతి భావనతో లక్ష్యప్రాప్తికై చేసే

ప్రయత్నాలు విజయవంతమవుతాయి. మీ ప్రతిభకు ప్రశంసలు లభిస్తాయి. శుభ ఫలితాలున్నాయి. మంచి మనస్సుతో చేసే పనులు వెంటనే సిద్ధిస్తాయి. ఆర్థిక వ్యవహారములలో మీకు అనుకూలమైన ఫలితములు వస్తాయి. వ్యాపారంలో లాభదాయకమైన ఫలితాలున్నాయి. బంధుమిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమములలో పాల్గొంటారు. సుబ్రహ్మణ్యస్వామి ప్రార్ధన శుభప్రదం.

జూన్ 2020 కార్యసిద్ధి ఉంది . తోటివారి సహకారం ఉంటుంది. మానసికంగా దృఢంగా ఉంటారు. ఒక వ్యవహారములో డబ్బు చేతికి అందుతుంది. మీ ప్రతిభకు ప్రశంసలు లభిస్తాయి. ఆర్థికపరంగా అనుకూల ఫలితాలుంటాయి. మీరు ఊహించని లాభాలు వస్తాయి. భవిష్యత్ ప్రణాళికలు వేస్తారు. బంధువులతో ఆనందంగా గడుపుతారు. శత్రువులు తగ్గుతారు. ఆరోగ్యం సహకరిస్తుంది.కొన్నాళ్లుగా పరిష్కారం కాని ఒక సమస్య పరిష్కారమవుతుంది. ఇష్టదైవారాధన శుభప్రదం .

జులై 2020 గొప్ప సంకల్పాలు నెరవేరుతాయి. కీలక నిర్ణయాలు మీకు అనుకూలంగా వెలువడతాయి. నూతన వస్తువులను కొంటారు. మంచి ఆలోచనలతో ముందుకుసాగండి. ఒక వ్యవహారములో డబ్బు చేతికి అందుతుంది. బుద్ధిబలం బాగుంటుంది. కీలక సమయాలలో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఉత్సాహంపై కొందరు నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తారు. మనస్సు చెడ్డపనులమీదకు మళ్లుతుంది. కొందరి ప్రవర్తన మనస్తాపమును కలిగిస్తుంది. బంధువులతో విభేదాలు రావచ్చు లేదా ఇప్పటికే ఉన్న విభేదాలు పెరగొచ్చు. ఇష్టదైవ దర్శనం మంచిది.

ఆగష్టు 2020 జీవితాశయాలకు తగ్గట్టుగా ముందుకు సాగండి మంచి చేకూరుతుంది. మనోబలంతో ముందుకు సాగి గొప్పఫలితాలను అందుకుంటారు. విందు వినోద కార్యక్రమములలో పాల్గంటారు. తలపెట్టిన కార్యాలు విజయవంతంగా పూర్తవుతాయి. ఒక శుభవార్త మీ ఇంట ఆనందాన్ని నింపుతుంది. ఆర్థికంగా లాభాలను సాధిస్తారు. ఆనందకరమైన వాతావరణం నెలకొంటుంది. అధికారులు మీ అభివృద్ధికి దోహదపడే ఒక కీలక నిర్ణయమును తీసుకుంటారు. శత్రువులపై విజయాన్ని సాధిస్తారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఇష్టదైవ నామాన్ని జపించడం శుభప్రదం.

సెప్టెంబర్ 2020 లక్ష్యాలు సిద్ధిస్తాయి. ఆర్థికంగా సత్ఫలితాలున్నాయి. చేపట్టిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తిచేసే ప్రయత్నం చేస్తారు. మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారు. అవసరమునకు డబ్బు చేతికి అందుతుంది. ఒక వ్యవహారములో మీ ముందుచూపుకి, వ్యవహారశైలికి ప్రశంసలు లభిస్తాయి. గిట్టనివారి విషయములలో అప్రమత్తముగా ఉండాలి. కీలక విషయాల్లో తోటివారి సహకారం అవసరం . సందర్భానుసారంగా ముందుకు సాగండి మంచి జరుగుతుంది. విష్ణువును ఆరాధిస్తే మంచిది.

అక్టోబర్ 2020 మీలోని సత్యనిష్ఠ మిమ్మల్ని ఉన్నతుల్ని చేస్తుంది. చేపట్టిన కార్యాలను తోటివారి సహకారంతో పూర్తిచేస్తారు. శ్రమకు తగ్గ ఫలితాలున్నాయి. గౌరవ ప్రదమైన జీవితాన్ని పొందుతారు. ఒక ముఖ్యవ్యవహారములో మీరు విజయం సాధించగలుగుతారు. కొన్ని కీలక సమయాలలో ఓర్పు చాలా అవసరం. బుద్ధిబలం బాగా పనిచేస్తుంది. అధికారులు మీకు అంత అనుకూలంగా ఉండకపోవచ్చును. అనవసర కలహము సూచితం. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం అవుతుంది. ఖర్చులను నియంత్రించండి. ఈశ్వర ధ్యానం వల్ల శుభఫలితాలు కలుగుతాయి.

నవంబర్ 2020 ఊహించిన శుభ ఫలితాలున్నాయి. వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగములలో మీదైనా ప్రతిభను కనబరుస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. బంధు మిత్రులతో సంతోషకరమైన కాలాన్ని గడుపుతారు. చంచల స్వభావాన్ని రానీయకండి. ముఖ్యవ్యవహారాల్లో దాపరికం లేకుండా ఉండటమే మంచిది. ఆత్మీయుల సూచనలు పనిచేస్తాయి. ప్రయాణములలో అప్రమత్తముగా ఉండాలి. మాసాంతంలో ఒక శుభవార్త ఆనందాన్నిస్తుంది. విష్ణు ఆరాధన మంచినిస్తుంది.

డిసెంబర్ 2020 నిశ్చయమైన అభిప్రాయాలతో మంచి ఫలితాలను సాధిస్తారు. చేపట్టినకార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. ఆర్థికవిషయాల్లో ముందుచూపు అవసరం. సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు. బంధుమిత్రులతో కలిసి చేసే పనులు మంచినిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఎక్కువ సమయం అభివృద్ధికై కేటాయించండి మంచి జరుగుతుంది. కొద్దిపాటి అనారోగ్య సమస్యలు ఉన్నా ఆరోగ్యం కాస్త ఫర్వాలేదనిపిస్తుంది. లక్ష్మి నారాయణ నామస్మరణ ఉత్తమం.

జనవరి 2021 చేపట్టే పనులను ధర్మాచరణతో పూర్తిచేస్తారు. ఏ పని తలపెట్టినా లాభదాయకమైన ఫలితాలుంటాయి. బంధుమిత్రులతో ఆనందాన్ని పంచుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతారు. లక్ష్మీ కటాక్షం పరిపూర్ణంగా ఉంది. ఒక ముఖ్య వ్యవహారంలో అధికారుల సహకారం అందుతుంది. గిట్టనివారు తప్పుదోవ పట్టిస్తారు. మనోధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలి. విష్ణు సహస్రనామం పఠిస్తే మరింత శుభ ఫలితాలు పొందుతారు.

ఫిబ్రవరి 2021 అనంత విజయాన్ని సాధిస్తారు. చేపట్టే పనులు విజయవంతంగా ముందుకు సాగుతాయి.సమాజానికి మేలు కలుగుతుంది. బంగారు భవిష్యత్కై ప్రణాళికలు వేస్తారు. బంధువులతో ఆనందంగా గడుపుతారు. తోటివారి సహకారం ఉంటుంది. చేసే పనిలో స్పష్టత పెరుగుతుంది. మానసికంగా దృఢంగా ఉంటారు. మీ ప్రతిభకు ప్రశంసలు లభిస్తాయి. ఆర్థికపరంగా అనుకూల ఫలితాలుంటాయి. ఆరోగ్యం సహకరిస్తుంది. అష్టలక్ష్మి ధ్యానం శుభప్రదం.

మార్చి 2021 తలపెట్టిన కార్యాలను సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో మంచిఫలితాలున్నాయి. పెద్దలు సూచించిన మార్గంలో ముందుకుసాగి మంచి ఫలితాలను అందుకుంటారు. సమాజంలో ఆదర్శప్రాయంగా నిలుస్తారు. నూతన వస్తువులను సేకరిస్తారు. దైవబలం కాపాడుతోంది . ఆరోగ్యం శుభప్రదం. ప్రయాణాలు అనుకూలిస్తాయి. విందు వినోదాలతో సంతోషంగా గడుపుతారు. ఇష్టదైవ ఆరాధన శుభప్రదం.

